క్లుప్తంగా

కాళికాంబదేవికి ప్రత్యేక పూజలు

నంద్యాల(వ్యవసాయం): పట్టణంలోని గాంధీ చౌక్‌లో వెలసిన శ్రీకాళికాంబ చంద్రశేఖరస్వామి దేవస్థానంలో శుక్రవారం సందర్భంగా కాళికాంబ దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి మూలవిరాట్‌కు ఉదయం సుప్రభాతసేవ, పంచామృతాభిషేకం చేపట్టి ప్రత్యేకంగా అలకరించారు. ఒడి బియ్యం, పుష్పాభిషేకం జరిపించి మహామంగళ హారతులు ఇచ్చారు. సాయంత్రం అమ్మవారి ఉత్సవమూర్తిని విశేషంగా అలంకరించిన పల్లకీలో ఆశీనులు గావించి ఆలయ ప్రాకారంలో ప్రదక్షిణలు చేయించారు.

విద్యార్థులకు ధ్రువ పత్రాల పంపిణీ

చాగలమర్రి: స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఇంటర్న్‌షిప్ పూర్తి చేసుకున్న సుమారు 25 మంది పదో తరగతి విద్యార్థులకు హెచ్‌ఎం కోటయ్య శుక్రవారం సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ సహకరించిన సమగ్ర శిక్ష అభియాన్, ఎస్‌ఆర్‌ఐటీ ఇంజినీరింగ్ కళాశాల, కృపా ఇంటర్నెట్, సఫా సూపర్ మార్కెట్ యాజమాన్యాలకు కృతజ్ఞతలు తెలిపారు.

వారిపై చర్యలు తీసుకోవాలి

రుద్రవరం: మండలంలోని కోటకొండ గ్రామ పంచాయతీలో స్వచ్ఛ భారత్ కింద పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు గోస సుబ్బరాయుడు, గోస శ్రీను, జజ్జరి దానం ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని, వారిపై చర్యలు తీసుకోవాలని వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా మండల ఇన్‌చార్జ్ పవన్‌కల్యాణ్ మరికొందరు కలిసి శుక్రవారం ఎంపీడీఓ రామచంద్రకు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ ఈ నెల 23న టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమా అఖిలప్రియ కోటకొండలో రోడ్ షో కార్యక్రమం నిర్వహించగా వారు అందులో పాల్గొన్నారని చెప్పారు. చర్యలు తీసుకోవాలాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్,జిల్లా కలెక్టర్, ఆర్‌ఓకు ఫిర్యాదు చేశామని చెప్పారు.

వలంటీర్ల రాజీనామా

నంద్యాల(అర్బన్): నంద్యాల మండలం పెద్దకొట్టాల గ్రామానికి చెందిన 22 మంది వలంటీర్లు శుక్రవారం స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను పంచాయతీ కార్యదర్శి భార్గవికి అందజేశారు. వలంటీర్లు గంగాధర్, రహిమాన్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో జగన్ మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకునేందుకు యత్నిస్తామని చెప్పారు.

మరోసారి జగనన్నను గెలిపించాలి



ఉయ్యాలవాడలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న పోచా పుల్లమ్మ

ఉయ్యాలవాడ : మహిళా అభివృద్ధికి కృషి చేస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించాలని ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డి సతీమణి పోచా పుల్లమ్మ, ఎంపీపీ బుడ్డా భాగ్యమ్మ పిలుపునిచ్చారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా శుక్రవారం ఉయ్యాలవాడలో ఎన్నికల ప్రచారం చేశారు. మే 13న జరిగే ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి నంద్యాల ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డి, ఆళ్లగడ్డ ఎమ్మెల్యేగా గంగుల బిజేంద్రారెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. సర్పంచ్ మేకల ఓబులేసు, ముసాని శివశంకర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, పోచా రాధమ్మ, దుత్తల మీనాక్షి, కొట్టాల సువర్ణ, సీతమ్మ పాల్గొన్నారు.

నీటి సమస్య తలెత్తనీయొద్దు



మాట్లాడుతున్న ఎంపీపీ అమర్‌నాథ్ రెడ్డి

దొర్నిపాడు: మండలంలో మంచి నీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఎంపీపీ అమర్‌నాథ్ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఆయన మట్లాడుతూ ప్రస్తుతం రైతులకు సంబంధించిన పనులు పూర్తయ్యాయని వెంటనే ఉపాధి పనులు పూర్తి స్థాయిలో కల్పించాలని ఆ శాఖ అధికారులను కోరారు. అధిక పనులు గుర్తించి ప్రతి కుటుటంబం వంద రోజులు పనులు చేసుకునేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని చెప్పారు. అలాగే వేసవిలో విద్యుత్ కోతలు లేకుండా చూడాలని సూచించారు. జెడ్పీటీసీ శకుంతలారెడ్డి, ఎంపీడీఓ సుబ్బారెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సుప్రియ, సభ్యులు పాల్గొన్నారు.

ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలి



హరిజనవాడలోని పోలింగ్ బూత్‌ను పరిశీలిస్తున్న హిమాన్షు శంకర్ త్రివేది

బొమ్మలసత్రం: ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎన్నికల ప్రత్యేక పోలీస్ పరిశీలన అధికారి హిమాన్షు శంకర్ త్రివేది ఆదేశించారు. పట్టణంలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను శుక్రవారం రాత్రి సందర్శించి కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. ఎస్పీ కె. రఘువీర్‌రెడ్డి ఆధ్వర్యంలో హరిజనవాడ గాంధీజీ పాఠశాల, గుడ్రాల పేట మున్సిపల్ హైస్కూల్‌లోని పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. ఏవైనా సమస్యలు తలెత్తితే నేరుగా సెల్ 6300633826 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని కోరారు.

వైఎస్సార్‌సీపీ గెలుపు ఖాయం

- ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్ రెడ్డి
- పట్టణంలోని 39వ వార్డు, యాళ్లూరులో ఎన్నికల ప్రచారం



యాళ్లూరు ప్రజలకు అభివాదం చేస్తున్న శిల్పారవి



యాళ్లూరులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిల్పా రవి



39వ వార్డులో శిల్పా రవికి హారతి ఇస్తున్న మహిళలు

బొమ్మలసత్రం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమాభివృద్ధి, జనరంజక పాలనతో ప్రజలు సంతోషంగా ఉన్నారని, తమ ఎన్నికల ప్రచారానికి ప్రజల నుంచి వస్తున్న సానుకూల స్పందన చూస్తే వైఎస్సార్‌సీపీ గెలుపు ఖాయమని నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని 39వ వార్డు కౌన్సిలర్ వెంకటలక్ష్మి, మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ (పండు), రాష్ట్ర మార్క్‌ఫెడ్ అధ్యక్షుడు పీపీ నాగిరెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికుల నుంచి ఆయనకు ఘన స్వాగతం లభించింది. మహిళలు హారతులు పట్టి స్వాగతించారు. ఆయన మాట్లాడుతూ మే 13న జరగనున్న పోలింగ్‌లో ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పోచా బ్రహ్మానంద రెడ్డిని గెలిపించాలని కోరారు. అన్ని వర్గాల ప్రజల సంతోషానికి కృషి చేస్తున్న జగనన్నను మరోసారి సీఎం చేసుకుందామని పిలుపునిచ్చారు. టీడీపీ నాయకుల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని, వారికి కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే ప్రజలు గుర్తుకొస్తారని ఎద్దేవా చేశారు. కుమార్, హరినాథ్‌బాబు, ఆసిఫ్, దాదా ఖలందర్, ఫిరోజ్, సాది బాషా, నూర్, ఇక్బాల్, యూసుఫ్, వెంకటనారాయణ, సుబ్రహ్మణ్యం, చాంద్‌బాషా, హుసేన్‌సా, ఖాజు, మొయిన్ పాల్గొన్నారు.

గోస్పాడు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో ప్రతి కుటుంబం సుభిక్షంగా ఉందని, సంక్షేమ పథకాలను పారదర్శకంగా అందించిన ఘనత ఆయనకే దక్కుతుందని నంద్యాల నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మండలంలోని యాళ్లూరు గ్రామంలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ పీపీ నాగిరెడ్డితో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని వివరించి ఫ్యాను గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. దుష్టుల మాటలు విని మోసపోవద్దని, పొరపాటున చంద్రబాబుకు ఓటు వేస్తే ఈ సంక్షేమ పథకాలన్నీ ఆగిపోతాయని తెలిపారు. వైఎస్సార్‌సీపీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు బెక్కెం శకుంతలమ్మ, ఎంపీపీ ఆర్థర్ సైమాన్, సొసైటీ అధ్యక్షుడు బెక్కెం రామసుబ్బారెడ్డి, సర్పంచ్ రత్నమ్మ, ఉప సర్పంచ్ బెక్కెం నాగేశ్వరరెడ్డి, నాయకులు కైప శివరామిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, రామచంద్రారెడ్డి, మంచాల కృష్ణారెడ్డి పాల్గొన్నారు.



ఓటు అభ్యర్థిస్తున్న నాగిని రవిసింగారెడ్డి



కొత్తపల్లెలో వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న శిల్పా రెడ్డి

13వ వార్డులో..

బొమ్మలసత్రం: ఎన్నికల ప్రచారంలో ప్రజలే వైఎస్సార్‌సీపీ స్టార్ క్యాంపెయినర్లని ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి సతీమణి నాగిని రవిసింగారెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని 13వ వార్డులో కౌన్సిలర్ కాల్వ సరస్వతి, వార్డు ఇన్‌చార్జ్ నాగరాజు, నాయకులు టైలర్ శివతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. నాయకులు రమణయ్య, సుధాకర్, గిరిబాబు, గురునాథ్, దేవి, ఆర్‌వీ సుబ్బారెడ్డి, సుభాషిణి, సుధీర్‌రెడ్డి, తిరుపమ్ రెడ్డి, గురువయ్య, నబిరసూల్, నూర్, మాలిక్, శాంత కుమారి పాల్గొన్నారు.

35వ వార్డులో..

పేదలు ఆర్థికంగా నిలదొక్కునేందుకు జగనన్న సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, వారి సంక్షేమాభివృద్ధికి చేస్తున్న కృషి చేసి మరోసారి జగనన్నను సీఎం చేసుకుందామని శిల్పారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక 35వ వార్డు సలీంనగర్ వీధిలో కౌన్సిలర్ భాషిత్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ వైఎస్సార్ ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్ కల్పిస్తే, ఆయన కుమారుడైన జగనన్న దానిని అమలు చేయడమే కాకుండా ఆ వర్గాల ప్రజలను అన్ని విధాలుగా గుండెల్లో దాచుకొని చూసుకున్నారని చెప్పారు. అందరికీ మేలు చేస్తున్న జగనన్నను గెలిపించేందుకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్పెంటర్ మౌలాలి, ఆదిల్, పైలెట్, దాదావలి, పరాతుల్లా, ఖాన్ పాల్గొన్నారు.



ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలంటున్న శిల్పా రెడ్డి

నంద్యాల(అర్బన్): మండలంలోని కొత్తపల్లెలో తాడి నరేంద్రకుమార్‌రెడ్డి, బాలవెంకటరెడ్డి ఆధ్వర్యంలో శిల్పా రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. హరినాథరెడ్డి, నాగేశ్వరరెడ్డి, శివారెడ్డి, వెంకటలక్ష్మిరెడ్డి, మహేష్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, లక్ష్మారెడ్డి, రామిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, భాస్కరరెడ్డి, సూర్యచంద్రారెడ్డి, బ్రహ్మయ్య, రాజు పాల్గొన్నారు.

సంక్షేమాభివృద్ధిని ప్రజలకు వివరించండి



డబ్ల్యూ గోవిందిన్నెలో మాట్లాడుతున్న గంగుల ప్రభాకర్ రెడ్డి

దొర్నిపాడు: ఐదేళ్లుగా సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేపడుతున్న సంక్షేమాభివృద్ధిని ఇంటింటికీ తిరిగి ప్రజలకు వివరించాలని జలవనరుల శాఖ ప్రభుత్వ సలహాదారు గంగుల ప్రభాకర్‌రెడ్డి పార్టీ కార్యకర్తలకు సూచించారు. శుక్రవారం మండలంలోని డబ్ల్యూ గోవిందిన్నె, క్రిష్టిపాడు, చాకరాజువేముల, బుర్రారెడ్డిపల్లె, అమ్మిరెడ్డినగరం, కొండాపురం, దొర్నిపాడు గ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత పల్లెల్లో సంక్షేమంతో పాటు అభివృద్ధి చేశామన్నారు. కార్యకర్తలంతా కలిసికట్టుగా ఉండి ఎమ్మెల్యేగా గంగుల నాని, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని మరోసారి గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ అమర్‌నాథ్‌రెడ్డి, జెడ్పీటీసీ శకుంతల, సొసైటీ చైర్మన్లు భూమా చెంచిరెడ్డి, డీలర్ శివుడు, వైఎస్సార్‌సీపీ మండల ప్రెసిడెంట్ బత్తుల నాగేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్లు మోహన్ నాయుడు, చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు కర్నాటి కృష్ణారెడ్డి, జాకీర్‌బాషా, శాంతయ్య, డీలర్ పెద్దన్న, ప్రసాద్, కరీముల్లా, రఫీ, పల్లె ప్రసాద్‌రెడ్డి, పల్లె శంకర్‌రెడ్డి, సర్పంచ్ శివరామిరెడ్డి, ఉప సర్పంచ్ మహేష్, మాజీ సర్పంచ్ నారాయణరెడ్డి, పల్లె ప్రసాద్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, లక్ష్మీకాంత్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, బత్తుల కృష్ణయ్య, శ్రీపతి ప్రసాద్, గోపాల్, గిరి, పుల్లారెడ్డి పాల్గొన్నారు.



టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిన వారినుద్దేశించి మాట్లాడుతున్న శిల్పా మోహన్ రెడ్డి

ముస్లిం రిజర్వేషన్ వైఎస్సార్ ఘనతే

బొమ్మలసత్రం: ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ అమలు వైఎస్సార్ ఘనతేనని శిల్పా మోహన్‌రెడ్డి అన్నారు. స్థానిక తన నివాసంలో శుక్రవారం 7వ వార్డు కౌన్సిలర్ అబ్దుల్ కలాం ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు ఖాన్, ఇలియాస్, గులామ్ హుసేన్, మహమ్మద్ హుసేన్, ఇంతియాజ్, హఫీజ్, దాదాబాషా, సికిందర్, సలేహా, జుబేర్, హనీఫ్, కలాం, అక్తర్, సమీర్, రెహమాన్, రాహు ల్, ఖాజా, ఇమ్రాన్, హుసేన్, సలీంతో పాటు వంద కుటుంబాలకు శిల్పా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

తీరిన రోడ్డు సమస్య

- ఏళ్లుగా రహదారి సమస్యతో ఇబ్బందిపడిన ప్రజలు
- నాడు పట్టించుకోని టీడీపీ ప్రభుత్వం
- నేడు రూ.6కోట్లతో జరుగుతున్న పనులు
- సంతోషం వ్యక్తం చేస్తున్న ఆరు గ్రామాల ప్రజలు



చందలూరు-మందలూరు మధ్య జరుగుతున్న తారు రోడ్డు పనులు



గుంతలు పూడ్చి కంకర వేసిన దృశ్యం



నాడు గుంతలమయమైన మందలూరు రోడ్డు

రుద్రవరం: మండలంలోని బి.నాగిరెడ్డిపల్లె, మాచినేనిపల్లె, చందలూరు, నక్కలదిన్నె మందలూరు తదితర గ్రామాల ప్రజల ఎన్నో ఏళ్ల కళ నెరవేరింది. ఆళ్లగడ్డ వైపు సులువుగా వెళ్లేందుకు తారు రోడ్డు వేస్తుండటంతో సమస్య తీరిందని సంతోషం వ్యక్తం చేశారు. గతంలో ఆయా గ్రామాల మీదుగా ఆళ్లగడ్డకు వెళ్లేందుకు వేసిన రోడ్డు శిథిలమై రాకపోకలకు వీలుకానంతగా మారిపోయింది. మరమ్మతులు చేయాలని గతంలో ప్రజాప్రతినిధులు, అధికారులను కోరినా స్పందన కొరవడింది. ఇక వర్షాకాలంలో గుంతల్లో నీరు నిలిచిపోయి ఏది రోడ్డో, ఏది గుంతో తెలియక వాహనదారుల అవస్థలు వర్ణనాతీతం. రోజూ ప్రయాణ సమయంలో కింద పడి గాయాలపాలయ్యేవారు. సమస్య తీవ్రత వివరించినా వారి చెవికెక్కలేదు. ఎట్టకేలకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రావడంతో సమస్యను స్థానిక ప్రజాప్రతినిధి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే నిధులు మంజూరు చేయించారు. రూ.6కోట్లు విడుదల కావడంతో టెండర్ ప్రక్రియను పూర్తి చేసి ఎన్నికల కోడ్‌కు ముందే పనులు ప్రారంభించారు. పనులు వేగవంతం చేసిన కాంట్రాక్టర్ ముందుగా గుంతలను పూడ్చి, మట్టి రోడ్డు వేసి రాకపోకలకు మార్గం సుగమం చేశారు. మరోవైపు తారు రోడ్డు పనులు వేగంగా చేయిస్తున్నారు. శుక్రవారం చందలూరు నుంచి మందలూరు వైపు తారు రోడ్డు పనులు ప్రారంభించారు. రోడ్డు వేస్తుండటంతో ఏళ్ల నాటి తమ ప్రయాణ కష్టాలు తీరనున్నాయని ఆయా గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



పచ్చర్లలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల బిజేంద్రారెడ్డి

మేలు చేశాం మరోసారి ఆశీర్వదించండి



బోయలకుంట్లలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గంగుల

శిరివెళ్ల: గత ఐదేళ్లలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు, పల్లెల్లో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామని, అన్ని వర్గాల ప్రజలకు మంచి చేస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని ఆళ్లగడ్డ అసెంబ్లీ అభ్యర్థి, ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి ఓటర్లను కోరారు. శుక్రవారం మండలంలోని పచ్చర్ల, మహదేవపురం, గుండంపాడు, గంగవరం, చెన్నూరు, ఇసుకపల్లె, గోవిందపల్లెలో ఎన్నికల రోడ్ షో నిర్వహించారు. ఆయా గ్రామాల్లో స్థానికులు, నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అంతకు ముందు శ్రీ సర్వ నరసింహస్వామి ఆలయంలో పూజలు చేసి ప్రచారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ టీడీపీ, వైఎస్సార్‌సీపీ పాలన మధ్య వ్యత్యాసాన్ని ప్రజలు గమనించాలన్నారు. గతంలో పథకాలు ఎలా అందేవి, ప్రస్తుతం ఎలా తీసుకుంటున్నారో చూడాలన్నారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పోచా బ్రహ్మానందారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఇందూరి ప్రతాపరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు బి.అబ్దుల్ సలాం, జెడ్పీ వైస్ చైర్మన్ దిల్షాద్ బేగం, ఎంపీపీ నాయక్ వసీం, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నరహరి, సర్పంచులు పెద్ది రమణయ్య, జింకల నాగన్న, చిట్టిబాబు, మరియమ్మ, ఎంపీటీసీలు శ్రీనివాసులరెడ్డి, స్వాతి, సులోచన, నాయకులు కొట్టె జయలక్ష్మమ్మ, గాలి అబ్రహాం, రాజేశం గౌడ్, శివరాం, శంకర్, రేవనూర్ రామాంజనేయరెడ్డి, శంకర్‌రెడ్డి, లక్ష్మీ కాంతారెడ్డి, ప్రభాకర్, దేవదానం, ప్రతాపరెడ్డి, గాలి ప్రకాశం, రమణ, రమణారెడ్డి, జనార్ధన్‌రెడ్డి, జబ్బార్, నారాయణ, గోవిందరాజులు, శివలింగం, నాగభూషంరెడ్డి, కుల్లాయ్ రెడ్డి, నరసింహారెడ్డి, భూపాల్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ నర్ల రాజశేఖర్‌రెడ్డి, లింగారి పుల్లారెడ్డి, ఎరికలరెడ్డి, శిరిగిరి మహేశ్వరరెడ్డి, శ్రీనివాసులరెడ్డి, దిబ్బశ కాశి రాజు, బొంత నారాయణ పాల్గొన్నారు.



కొండమాయపల్లెలో ప్రచారం చేస్తున్న మనోహర్‌రెడ్డి, సారికారెడ్డి

రుద్రవరం: సంక్షేమ పథకాల ద్వారా పేదలకు అండగా నిలిచిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించాలని పుట్లాలమ్మ క్షేత్ర చైర్మన్ గంగుల మనోహర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల బిజేంద్రారెడ్డి సతీమణి గంగుల సారికారెడ్డి, ఆళ్లగడ్డ వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ గంధం రాఘవరెడ్డి ప్రజలను కోరారు. మండలంలోని కొండమాయపల్లె, కొత్త వెలగలపల్లె, ఆర్.కొత్తూరు గ్రామాల్లో శుక్రవారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. ఫ్యాను గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా గంగుల బిజేంద్రారెడ్డి, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరారు. సుబ్బారెడ్డి, వెంకటరామిరెడ్డి, తిరుపాల్‌రెడ్డి, మహేంద్రారెడ్డి, గోపాల్‌రెడ్డి, గుర్రప్ప, సుబ్బరాయుడు, వెంటేష్, గోపిరెడ్డిపుల్లారెడ్డి,సుదర్శన్‌రెడ్డి,మధు,వినోద్,బాలీశ్వరెడ్డి,ప్రసాదరెడ్డి,జాన్,మోహన్ ఉన్నారు.



గూబగుండంలో ప్రచారం చేస్తున్న అవంతికారెడ్డి



పట్టణంలోని 2వ వార్డులో మహిళను ఓటు అభ్యర్థిస్తున్న భూమా కిశోర్‌రెడ్డి

ఆళ్లగడ్డ: నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రచారం ముమ్మరం చేశారు. శుక్రవారం మండలంలోని గూబగుండంలో ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి సోదరి అవంతికారెడ్డి, పట్టణంలోని 2, 3 వార్డుల్లో వైఎస్సార్‌సీపీ నాయకుడు భూమా కిశోర్ రెడ్డి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యేగా గంగుల బిజేంద్రారెడ్డి, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. ఎంపీపీ గజ్జల రాఘవేంద్రారెడ్డి, నాయకులు సుబ్బారెడ్డి, మహేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక



టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో గంగుల ప్రభాకర్‌రెడ్డి

దొర్నిపాడు: మండలంలోని క్రిష్టిపాడు గ్రామానికి చెందిన పది కుటుంబాలు శుక్రవారం టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరాయి. మద్దుగారి జమాల్‌వలి, హుసేన్ పీరా, బుడ్డెసాబ్‌గారి చిన్నబాషా, టంగుటూరి జిలాన్, బుడ్డెసాబ్‌గారి మహబూబ్‌పీరా, బాలముని, ఆర్‌ఎంపీ జిలానీ బాషా, మస్కిన్‌సాగారి పెద్ద నర్సయ్యకు గంగుల ప్రభాకర్ రెడ్డి కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సర్పంచ్ శివరామిరెడ్డి, ఉప సర్పంచ్ మహేష్, నాయకులు పల్లె శంకర్‌రెడ్డి, పల్లె ప్రసాద్‌రెడ్డి, మాజీ సర్పంచ్ నారాయణరెడ్డి, ములక రామేశ్వరరెడ్డి, కిశోర్, విశ్వనాథ్‌రెడ్డి, పుల్లారెడ్డి పాల్గొన్నారు.

గురుకుల ప్రవేశాలకు 29న కౌన్సెలింగ్

పగిడ్యాల: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాలలో 5వ తరగతి ప్రవేశం కోసం మిగులు సీట్ల భర్తీకి ఈనెల 29న ఉమ్మడి కర్నూలు జిల్లాకు సంబంధించి దిన్నెదేవరపాడు (జగన్నాథ గట్టు) గురుకుల పాఠశాలలో విద్యార్థులకు కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ రమణమ్మ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. 1:3 నిష్పత్తి ప్రకారం మార్కుల ఆధారంగా ఎంపిక ప్రక్రియ ఉంటుందని స్పష్టం చేశారు. విద్యార్థులు మెరిట్ కార్డు, ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు జిరాక్స్‌లతో సోమవారం ఉదయం 8.30 గంటలకు హాజరు కావాలని సూచించారు.